నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 21, డిసెంబర్ 2023






# ప్రాణాంతకంగా ఆర్ఓబిపై ప్రయాణం

- సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారుల ఇబ్బందులు
- డిప్యూటీ సీఎం 'భట్టీ' దృష్టిసారించాలి

2 లో..

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** బోనకల్ ఆర్వోబి పై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులకు ప్రాణాంతకంగా మారుతుంది. బోనకల్ ఆర్వో బ్రిడ్జి పైడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టిసారించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో బోనకల్ ఆర్ఓబి పై ప్రయాణం చేయడానికి వాహనదారులు భయపడుతూ ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది అడుగడుగునా బ్రిడ్జిపై ప్రమాదకరంగా గుంతలు, ఆ గుంతలలో ఇనుప సువ్వలు లేచి ఉండటం అధికారులకు కనిపించడం లేదు.



# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు సర్వం సిద్ధం



2 లో..

-భద్రాద్రి రామయ్యకు డిసెంబర్ 22న పవిత్ర గోదావరి నదిలో తేప్పోత్సవం
-23న ఉత్తర ద్వార దర్శనం...
- డిసెంబరు 13 నుంచి ప్రారంభమైన అధ్యయనోత్సవాలు...



- రానున్న రామ భక్తులకు అన్ని ఏర్పాట్లు
- వివిధ రూపా అలంకారంలో రామ అవతారంలో స్వామివారు

-భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి

## పెరుగుతున్న కోవిడ్ కేసులతో

# అప్రమత్తంగా ఉండాలి..



- సమిష్టి కృషితో మన రాష్ట్రంలో కరోనా వైరస్‌ను కట్టడి చేసుకున్నాం..
- అదే స్ఫూర్తితో మళ్లీ పెరగుతున్న కేసులను నియంత్రిద్దాం..
- చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుని ప్రతి ఒక్కరినీ కాపాడుకుందాం..
- కోవిడ్‌తో ఆందోళన వద్దు.. అప్రమత్తతే మనకు హద్దు
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

2 లో..

# కాగడా గుర్తుపై ఓటు వేయండి

-సింగరేణి ని పరిరక్షిస్తాం ...
- ఏబికేఎంఎస్ ,బిఎమ్ఎస్ జాతీయ నాయకులు మాధవ్ నాయక్




2 లో..

# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు సర్వం సిద్ధం

ఖభద్రాచలం సూర్య(మేజర్ న్యూస్)- భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారు వివిధ రూపా అలంకారంలో (రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎనిమిది రోజులు కూడా ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తిలకించి పులకించిన భక్తజనం స్వామివారిని దర్శిస్తే వారి బాధలు తొలుగుతాయని అర్చకులు తెలియజేస్తున్నారు. వేద పండితులు మంత్రోచ్చారణ, భాజభజంత్రీలతో స్వామి వారిని మిథిలా స్టేడియంలోని ముక్కోటి అధ్యయనోత్సవ వేదిక వద్దకు తీసుకొస్తారు. అక్కడ భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. అనంతరం స్వామివారిని తిరువీధి సేవకు తీసుకెళ్లు తారు. ఇదిలా ఉండగా రామావతార విశిష్టతను ఆలయ స్థానాచార్యులు వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం దశరథుడి కుమారుడిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యాల కన్నా ధర్మాచరణే ఉత్తమమని, ఆదే శాశ్వతమని భావించి, పరిపూర్ణ మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు శ్రీరాముడుఅని తెలిపారు. భద్రాద్రి రామయ్యకు డిసెంబర్ 22న పవిత్ర గోదావరినదిలో తెప్పోత్సవాన్ని నిర్వహించనున్నారు. వాస్తవానికి డిసెంబర్ 13 నుంచి ఆధ్యయనోత్సవాలు ప్రారంభంకాగా తోలి పది రోజుల పాటు పగలపత్తు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారు దశావతారాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇదిలా ఉండగా హంసాలంకృత వాహనంపై డిసెంబర్ 22న నిర్వహించే తెప్పోత్సవానికి గోదావరి తీరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఇందు కోసం దేవస్థానం, రెవెన్యూ, పోలిస్, నీటిపారుదల శాఖ, పంచాయతీ, తదితర శాఖల అధికారులు రానున్న రామ భక్తులకు ఏర్పాట్లతో సర్వం సిద్ధం చేశారు. ముఖ్యంగా పోలీసు శాఖ బందోబస్తుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఇదిలా ఉండగా ముక్కోటిని పురస్కరించుకొని దేవస్థానం ఆధ్వర్యంలో రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేసినట్లుగా దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి తెలియజేశారు. ఈ ఏడాది ముక్కోటి ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారనే అంచనాలున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంకల ఎప్పటికప్పుడు అధికారులద్వారా సమాచారం అడిగి తెలుసుకుంటున్నారు. ముక్కోటి ఏర్పాట్లకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలను కలెక్టర్ కార్యాలయమునకు తెప్పించుకుంటు పరిశీలిస్తున్నారు. డిసెంబర్ 22, 23 తేదీల్లో జరగనున్న తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం రాముడు హంస వాహనంపై గోదావరిలో నిర్వహించే తిప్పోత్సవం మరుసటి రోజు ఉత్తర ద్వార దర్శనము లో రామున్నీ దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం పై రామాలయం ప్రాంగణంలో భారీ కేట్లు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా భక్తులు రామయ్య దర్శనం కోసం వేసి ఉండే క్యూలైన్లు వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రసాదాలు విక్రయించే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు గోదావరిలో భక్తులు స్నానాలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు అదేవిధంగా భక్తులకు సరైన సమాచారం తెలపడానికి అవసరం ఉన్న చోట సమాచార కేంద్రాలు ముందుగా నిర్ణయించిన చోట వైద్య శిబిరాలు ఏర్పాటుతో అధికారులు సిద్ధంగా ఉన్నారని దేవస్థానం ఈఓ ఎల్, రమాదేవి తెలిపారు. అలాగే భక్తులు వారి గ్రామాల నుంచి ఎంతో సంతోషంగా భద్రాచలం వస్తారో అంతే క్షేమంగా వారి గ్రామాలకు వెళ్లే ల ఆర్టీసీ అన్ని రూట్లో బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏకాదశి సందర్భంగా నిర్వహించే తిపోత్సవం ఉత్తర ద్వార దర్శనానకు సంబంధించిన పనులు , విఐపి టికెట్లు, ఆన్లైన్ ద్వారా కేటగిరీల వారీగా అమ్మకాలు ప్రారంభించినట్లు తెలిపారు. రామాలయం ను విద్యుత్ వెలుగులతో తీర్చిదిద్దామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు, అలాగే భక్తులకు ఇబ్బంది కలగకుండా గత ఏడాది కంటే వీలున్నంతవరకు ఎక్కువ లడ్డూ కౌంటర్లు ఏర్పాటు చేసి భక్తులకు అందే విధంగా ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

## పెరుగుతున్న కోవిడ్ కేసులతో అప్రమత్తంగా ఉండాలి..

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - పెరుగుతున్న కోవిడ్ కేసులతో అప్రమత్తంగా ఉండాలని, కోవిడ్‌తో ఆందోళన చెందొద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్రమత్తతే మనకు హద్దు అని, సమిష్టి కృషితో మన రాష్ట్రంలో వచ్చిన మూడు కరోనా వైరస్ వేరియంట్లను కట్టడి చేసుకున్నామని తెలిపారు. అదే స్ఫూర్తితో మళ్లీ పెరగుతున్న కేసులను నియంత్రిద్దామని, చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుని ప్రతి ఒక్కరినీ కరోనా వైరస్ బారిన పడకుండా కాపాడుకుందామని సూచించారు. భారతదేశంలో మంగళవారం వరకు 142 కొత్త కోవిడ్ -19 కేసులు నమోదయ్యాయని, క్రియాశీల కేసుల సంఖ్య 1,970కి పెరిగిందని, కరోనా కారణంగా కేరళ, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో మరణాలు సైతం నమోదవుతున్నాయని, పెరగుతున్న కోవిడ్ కేసుల పట్ల ఆందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైరస్ సోకిన వారికి చిన్న చిన్న లక్షణాలతో బయటపడుతున్నారని, కొందరు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. వృద్ధులు, హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి లేదా క్యాన్సర్ వంటి వైద్య పరిస్థితులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కోవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకు ఇతరుల నుండి కనీసం 1 మీటరు దూరంలో ఉండటం, మాస్కులు ధరించడం, చేతులు కడుక్కోవడం, తరచూ శానిట్మెజర్ ఉపయోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కరోనా వైరస్‌ను ఎదుర్కోవడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతాయుతంగా ఉండాలని, స్వీయ జాగ్రత్తలు పాటిస్తే కరోనా వైరస్‌ను అంతం చేయడం సులభమేనని ఆమె తెలిపారు.

## ప్రాణాంతకంగా



ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారు తప్ప బ్రిడ్జిపై ఉన్న సమస్యలను పరిష్కరించడం లేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బోనకల్ ఆర్వో బ్రిడ్జిపై ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రమాదాలకు కారణం కాకుండా వాహనదారులను ప్రశాంత ప్రయాణం చేసే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా నిర్లక్ష్య ధోరణితో ఉన్న అధికారులు ఇది నిర్వహణ పట్ల వారి విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్ఓబి పై గుంతలు ఏర్పడిన లేవడంతో అడుగడుగునా ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో బ్రిడ్జిపై విద్యుత్ వెలుగులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బ్రిడ్జికి ఇరువైపులా మెట్లు లేకపోవడంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ఓబి పై మరమ్మతులు చేపడితే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలను ప్రమాదాలు వారిని పడకుండా కాపాడువచ్చు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో ఇప్పటికైనా బోనకల్ ఆర్వోబిపై ఉన్న గుంతలను పూడ్చి ప్రజలు ప్రశాంతమైన ప్రయాణం కొనసాగించే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# కాగడా గుర్తుపై ఓటు వేయండి




ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసీ లో బుధవారం నాడు ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబికేఎంఎస్ (బిఎమ్ఎస్) జాతీయ నాయకులు, సిపిఆర్ఎంఎస్ ట్రేస్ట్ బోర్డు సభ్యులు మాధవ్ నాయక్ మాట్లాడుతూ సింగరేణిలో గత ప్రభుత్వం రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం కొత్త బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనక పోవడం వలన సింగరేణిలో ప్రస్తుతం ఉన్న బొగ్గు గనుల నిల్వలు అంతరించిపోయాయని మాధవ నాయక్ అన్నారు. కావున రాబోయే కాలంలో ఉన్న ఉద్యోగుల భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వము వెంటనే కొత్త బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొని కొత్త గనులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు హైదరాబాద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు పంపించడం మూలాన సంస్థ నుండి వందల కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నారు కావున మూడు రిజియన్ లు అనగా రామగుండం శ్రీరాంపూర్ కొత్తగూడెం లలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేయించుటకు బి ఎం ఎస్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్మికుల పిల్లలకు మెరుగైన విద్య కోసం లక్షల రూపాయలు కార్పొరేట్ స్కూల్స్ కు చెల్లిస్తున్నారు. కోల్ బెల్ట్ ప్రాంతం నుండి మెరుగైన విద్య కోసం పిల్లలను పట్టణలలో చదివిస్తూ తల్లిదండ్రులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కావున సింగరేణిలో ఉన్న స్కూల్స్ అన్నింటిని ఆధునికరించి కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిలో కార్మికులకు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుటకు, సింగరేణి సంస్థ పరిరక్షణకై గోలేటి నుండి సత్తుపల్లి వరకు కార్మిక చైతన్య పరిచీ సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండగట్టుతూ కార్మిక హక్కుల పరిరక్షణకై బి ఎం ఎస్ కృషి చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సింగరేణిని ఏటీఎం గా మార్చుకొని నిధుల దుర్వినియోగంపై మరియు సింగరేణి చైర్మన్ అక్రమ కొనసాగింపు పై హైకోర్టు ద్వారా పోరాటం చేసిన ఘనత బిఎమ్ఎస్ యూనియన్ ది కావున సింగరేణిలో ఈనెల 27న జరిగే కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడ గుర్తుపై ఓటు వేసి బిఎంఎస్ గెలిపించాల్సిందిగా కోరారు. అంతే కాదు సొంత ఇంటి పథకము, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్, మెరుగైన క్యాడర్ స్కీము అమలు చేయుటకు సింగరేణిలో బిఎంఎస్ ను గుర్తింపు సంఘం గా గెలిపిస్తే ఈ క్రింది హామీలు నెరవేర్చుటకు పోరాటం చేస్తామని తెలిపారు. సింగరేణిలో పెచ్చు పెరిగిన రాజకీయ జోక్యాన్ని అరికట్టి కొత్త బొగ్గు గనులను సాధించి పూర్వవైభావాన్ని తీసుకొచ్చేది బిఎంఎస్ అని పేర్కొన్నారు.

సింగరేణి కార్మికులకు 250 గజాల ఇంటి స్థలము, రూ 20 లక్షల వడ్డీ లేని రుణము ఇప్పించుటకు బిఎంఎస్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణి లో కూడా పెర్క్స్ పైన ఇన్కమ్ టాక్స్ ను రియంబర్స్మెంట్ చేసి ఇప్పిస్తాం అని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్న రాయాల్టీ టాక్స్ నుండి కార్మికుల ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ చేయుటకు పోరాటం చేస్తామని తెలిపారు. సింగరేణిలో రామగుండం శ్రీరాంపూర్ కొత్తగూడెం మూడు ఏరియాలలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు ఏర్పాటు చేసి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.

బదిలీ వర్కర్ డెసిగ్నేషన్ ను కోల్ ఇండియాలో రద్దయి దశాబ్దాలు గడుస్తున్న గతంలో ఉన్న గుర్తింపు సంఘం వైఫల్యం వల్ల సింగరేణిలో ఇప్పటికీ బదిలీ వర్కర్ విధానం సింగరేణిలో కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు కావున సింగరేణిలో బదిలీ వర్కర్ విధానం రద్దు చేయిస్తాము అని, అంతేకాదు దేశవ్యాప్తంగా బొగ్గు గనులలో జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ రద్దుచేసి గౌరవప్రదమైన డెసిగ్నేషన్ అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామని, మెరుగైన క్యాడర్ స్కీమ్ అమలుకై కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే జె బి సి సి ఐ 12వ వేతన ఒప్పందాన్ని సకాలంలో కమిటీ ఏర్పాటు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇల్లందు ఏరియా పూర్వవైభావాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేశారు కావున కార్మికులందరూ కాకడ గుర్తుకు ఓటు వేసి బి ఎం ఎస్ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ పవన్ కుమార్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆరుట్ల మాధవరెడ్డి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయిని సైదులు , ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ, రాము, గోపాల్, అల్లి ప్రకాష్ కిష్టారం ఓసి పిట్ సెక్రెటరీ ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి



**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్) –** విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెరగాలని జెఎన్టియు హైదరాబాద్ విసి ఓఎస్‌డి ప్రొఫెసర్ బాలునాయక్ టీఎస్ జెన్కో డిఇ బి మంగీలాల్‌లు అన్నారు. మండలంలోని వేపలగడ్డను అందుకు అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జెనరిక్స్ 2కె 23 పేరుతో నేషనల్ లెవల్ టెక్నికల్ ఫెస్ట్ మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటిరోజు ప్రాజెక్ట్ ఎక్స్పో, కలర్ఫుల్ పోస్టర్ ప్రెసెంటేషన్ పేపర్ ప్రజెంటేషన్లు,విద్యార్థులు వారి వర్కింగ్ ప్రాజెక్ట్ మోడల్స్ ను ప్రదర్శించారు,అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా మంచి లక్షణాలతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు తమలోని ప్రతిపని ఉపయోగించి సామాన్యులకు అర్థమయ్యే విధంగా ప్రాజెక్టు తయారు చేసినందుకు వారిని అభినందించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి సీతారాం ప్రసాద్, శ్రీకాంత్, సైదయ్య, రమేష్,ఈఈఈ హెచ్ఓడీలు బాబురావు, లక్పతి,సురేష్ శిరీషయ్య, శ్రావణి, దివ్య, ఉమా తదితరులు పాల్గొన్నారు

# ధోబి ఘాట్ నిర్మాణ పనులు శరవేగంగా జరగాలి

**–అధికారులను ఆదేశించిన మున్సిపల్ చైర్మన్**

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్) – ఇల్లందు పురపాలక సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న ధోబి ఘాట్ నిర్మాణ పనులు శర వేగంగా జరగాలని అధికారులను ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న దోబీ ఘాటు నిర్మాణ పనులను బుధవారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా దమ్మాలపాటి మాట్లాడుతూ ధోబిఘాట్ నిర్మాణ పనులు శరవేగంగా జరగాలని దీంతోపాటు నాణ్యత విషయంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో నే నెంబర్ వన్ గా ఉండే విధంగా ధోబిఘాట్ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సంఘ నాయకులు డెకరేషన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

**–పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాత పాల్వంచలోని ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి నిర్వహించిన పడిపూజ, భజన కార్యక్రమాల్లో డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. గురుస్వాములు బండెల శ్రీనివాసరావు, మల్లెల నాగేంద్రం, పాండురంగాపురం చారీ, ముదిగొండ వెంకన్న లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములు కొత్వాల ను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అయ్యప్పస్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల బుధవారం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో స్వాములకు ఇరుముడులు జరిగాయి. ఇరుముడి కార్యక్రమాల్లో డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. దేవాలయంలో అయ్యప్పస్వామికి కొత్వాల ప్రత్యేక పూజలు చేశారు.

# బీఆర్ఎస్ నుండి సిపిఐ లో చేరికలు



ఆళ్లపల్లి, సూర్య( మేజర్‌న్యూస్) – మండల కేంద్రానికి చెందిన 11 దళిత కుటుంబాలు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి సిపిఐ పార్టీలో చేరారు. వీరందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరంతా గతంలో కమ్యూనిస్టు పార్టీలే పని చేసిన వారే అని కొన్ని కారణాల ద్వారా బీఆర్ఎస్ లోకి పోయి మళ్లీ సిపిఐ పార్టీ లోకి రావడం శుభ పరిణామన్నారు. సిపిఐ పార్టీ ఎల్లవేళలా బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుందని పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఏ ఆపద వచ్చిన సొంత కుటుంబ సభ్యులు లాగా పార్టీ అండ ఉంటుందని ఆయన తెలిపారు. పేద ప్రజల కోసం పాటుపడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండే కమ్యూనిస్టు నాయకులను ప్రజలు మర్చిపోలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో కండె రాంబాబు, కండె కృష్ణ, కండె మోహన్ రావు, కండె చిన చారి, కండె చిన్న రామ్మూర్తి, వల్లూరి పెంటయ్య, కుంపటి రజిత, కండె పద్మ, కండె ముసలయ్య, కండె పుల్లయ్య, కండె మరియమ్మ, ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆళ్లపల్లి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, అని శెట్టిపల్లి ఎంపిటిసి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం సీఐటీయూ ను గెలిపించండి



**టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) –** సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం సీఐటీయూ ను గెలిపించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం కోయగూడెం ఓసి లో జరిగిన ఫిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బొగ్గు గనులను ప్రైవేటు కంపెనీలకు కారుచౌకగా అమ్ముకుంటున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడేది సీఐటీయూ అన్నారు.ఆ ప్రభుత్వాలకు, యాజమాన్యానికి వత్తాసు పలికే సంఘాలను ఓడించాలన్నారు. సింగరేణి కార్మికులకు విద్య, వైద్యం చాలా భారంగా మారిందన్నారు. సింగరేణి ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పించి కార్పోరేట్ తరహా వైద్యం అందిస్తామన్నారు. నాణ్యమైన విద్యను అందించే విధంగా విద్యాలయాలు తీర్చిదిద్దుతామన్నారు. సింగరేణి కార్మికులకు సొంత ఇళ్లు నిర్మాణానికి ఇంటి స్థలం,నిధులు కేటాయిస్తామని, సింగరేణి స్థలాలు,క్వార్టర్లు కార్మికులకు ఇచ్చి సొంత ఇంటి కల సాకారం చేస్తామన్నారు. నూతన బొగ్గు గనుల కోసం పోరాడుతామని, బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో సీఐటీయూ ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, మండల నాయకులు ఈసం నర్సింహారావు,రాము, చంద్రశేఖర్, పూనెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**– నివాళులర్పించిన మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి**

బుర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని సోంపల్లి గ్రామానికి చెందిన నస్కూరి వెంకట్రావు (45) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందటంతో ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మోరంపల్లి బంజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాదం రమేష్ రెడ్డి, సోము ఆదిరెడ్డి, దినసరపు హనుమంత్ రెడ్డి, పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు.మృతుడు వెంకట్రావుకి భార్య సుజాత ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబంతో జీవనం సాగిస్తున్న ఇంటికి పెద్ద దిక్కు అయినా వెంకట్రావు అనుకోకుండా మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ నాయకులు దహన ఖర్చుల కోసం రూ 10 వేలు ఆర్థిక సాయం చేసి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుక మోహన్ రావు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నస్కుల్ క్రాంతి కుమార్, బోరెం శ్రీనివాసరావు, పండగ చెన్నం, పెంకె నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.



## యుడైస్ అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని వివిధ పాఠశాలల్లో యుడైస్ నివేదికలో పొందుపర్చిన అంశాలపై బుధవారం కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు పి హరిత, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని పాపిడిగూడెం, చిన్నంశెట్టి బజార్, ఉర్దూ ప్రాథమిక పాఠశాల, నందమూరి నగర్, బిసి కాలనీ, ఎఎస్ఆర్‌నగర్ పాఠశాలలను సందర్శించి నివేదికలో ప్రధానోపాధ్యాయులు నింపిన వివరాలు వాస్తవ పరిస్థితులకు యధాతథంగా ఉన్నాయో లేవోనని పరిశీలించారు. ఈ సందర్భంగా కాంప్లెక్సు ప్రధానోపాధ్యయురాలు హరిత మాట్లాడుతూ యుడైస్ నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలకు సౌకర్యాలను, నిధులను మంజూరు చేస్తుందని నివేదికలో సరైన వివరాలను పొందుపర్చాలని యుడైస్ పట్ల అలసత్వం వహించవద్దని అన్నారు. కాంప్లెక్సు లోని అన్ని పాఠశాలలు నివేదికలను రూపొందించాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి జిల్లాకు పంపిస్తామని అన్నారు. జిల్లా పరిశీలకుల బృందాలు యుడైస్ ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని పేర్కొన్నారు.

## రోడ్డెక్కిన ఆటో కార్మికులు



-సమస్యలను పరిష్కరించాలంటూ ఆటోలతోర్యాలీ రాస్తారోకో

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - ప్రభుత్వం మహాలక్ష్మి పేరిట ఆడపడుచులకు ఉచిత బస్సు సర్వీసులు ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు పొట్ట కొట్టారంటు నిరసన తెలియజేస్తూ ఆటో కార్మికులు మండల కేంద్రంలో బుధవారం ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట నుండి మందలపల్లి ఎక్స్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించి మందలపల్లి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆట వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆడపడుచులు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో వర్కర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని ఈ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆట వర్కర్ల ఇబ్బందులు గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

## భద్రాద్రి కి పాదయాత్ర..

-శివాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, సత్యలపాడు గ్రామానికి చెందిన రామం భక్త బృందం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భద్రాచలంలోని సీతా సమేత రామలక్ష్మణ ఆంజనేయస్వామిని దర్శనానికి పాదయాత్రగా తరలి వెళ్తున్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరుకొని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాము భక్త బృందం మాట్లాడుతూ సత్యాల పాడు గ్రామం నుండి సుమారు 360 మంది భద్రాచలం రామయ్య దర్శనానికి బయలుదేరామని, ప్రతి సంవత్సరం గోటి తలంబ్రాలతో స్వామివారి పల్లకి భుజాన పెట్టుకొని మోస్తూ పాదయాత్రగా వెళు న్నామని, ఈ సంవత్సరం గ్రామంలో ఉన్న యువతీ, యువకులు, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. గ్రామాల్లోకి ఒకేసారి రామ భక్త బృందం శ్రీరామ శ్రీరామ అంటూ నామస్మరణ చేసుకుంటూ రావడంతో వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ వారితోపాటు గ్రామం చివరి వరకు పాదయాత్రలో పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ నాయుడు చెన్నారావు జయంతి వేడుకలు..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మండలకేంద్రంలోని బాలాజీ టాకీస్ సెంటర్లో స్వర్గీయ నాయుడు చెన్నారావు జయంతి వేడుకలు బుధవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి నాయుడు చెన్నారావు జయంతిని జరుపుకున్నారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి రాజకీయ నాయకులైన అధికారులైన నిలదీసి సమస్య పరిష్కారం అయ్యేవరకు ప్రజల పక్షాన నిలిచిన నాయుడు చెన్నారావు నేడు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ దిశలోనే నాయుడు చెన్నారావు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిపాటి బాబు, భోగి సత్యం, నాయుడు సుబ్బారావు, తీర్థాల వేణు,దొడ్డా సుబ్బారావు,సింగరాజు,నాయుడు తారక్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని పెద్దిరెడ్డిగూడెం, రామనగర్అంగన్వాడి కేంద్రాలను బుధవారం సిడిపిఓ సిహెచ్ నిర్మల జ్యోతి సూపర్వైజర్ జి అరుణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్, ఆరోగ్యలక్ష్మి భోజనం, పలు రికార్డులు, బాల్య విద్యని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు సరైన పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై తల్లిదండ్రుల కంటే ఎక్కువ బాధ్యత అంగన్వాడీ టీచర్లు ఆయాలదేనన్నారు. ప్రతి నెల ఐదు సంవత్సరాల లోపు పిల్లలను బరువు- ఎత్తు చూసి ఐదో తేదీలోపు ఆన్లైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని గౌతంపూర్ కాలనీ పంచాయతీలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక సత్యనారాయణ సుబ్బారెడ్డి అబ్బులు ఆధ్వర్యంలో ముందుగా కేక్ కటింగ్ చేసి క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో క్రీస్తు జనన్ని జ్ఞాపకం చేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే గౌతమ్ పూర్ కాలనీలో ఈ వేడుకలు నిర్వహించడం జరిగిందని, ఏసుక్రీస్తు బోధలు ద్వారా ఎందరో రక్షింపబడ్డారని, ఆ దయామూర్తి అడుగుజాడలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరముందని, శాంతి మార్గము ద్వారా మానవాళిని రక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి కర్ణాకర్, లక్ష్మణ్, రత్నకుమార్, టైలర్ రవీందర్, నారాయణ, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

### -ట్రాన్స్ఫర్ చేస్తే ఒరిగేదేమీ లేదు

### - బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్



కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అధికారులను ట్రాన్స్ఫర్లు చేసి చేతులు దులుపుకోకుండా వీరి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ ఇంఛార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత అవినీతి అధికారిగా పేరున్న మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ ను బదిలీ చేయడంలో బీఎస్పీ పోరాటం ఉందని అన్నారు. కోవిడ్ ను అడ్డుపెట్టుకొని ఫార్మా రంగాలను ప్రైవేట్ ఆసుపత్రులను మేనేజ్ చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు.ఆ అవినీతి సొమ్ముతో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వ అధికారిగా ఉంటూ నియోజకవర్గం లో అవినీతి సొమ్ముతో ఒక రాజకీయ నాయకుడి మాదిరి పెత్తనం చెలాయించాడని గడల శ్రీనివాస్ హయాంలో జరిగిన ప్రతి పనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కంటితుడుపు చర్యగా బదిలీలు చేస్తే సరిపోదని అన్నారు హెల్త్ డైరెక్టర్ గా ఉన్న గడల శ్రీనివాస్ పై మొదటి నుంచి బీఎస్పీ ఆరోపణలు చేస్తూనే ఉందన్నారు. వాటిని నిజం చేసే విధంగానే కాంగ్రెస్ నాయకత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఈ విషయంలో సీబీఐతో విచారణ చేస్తే వందల కోట్ల రూపాయల కుంభకోణం బయటపడుతుందన్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెనిగారపు నిరంజన్ కుమార్,బన్ను,సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలను పరిశీలించిన పిఓఐటిడిఏ ప్రతీక్ జైన్

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ పరిధిలో గరిమెళ్ళపాడు గ్రామాన్ని స్థానిక గిరిజనుల కోరిక మేరకు బుధవారం భద్రాచలం ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ ప్రతీక్ జైన్ సందర్శించారు. దీనిలో భాగంగా రహదారి ప్రతిపాదన రైల్వే ట్రాక్ పై వంతెన నిర్మాణం, మామిడి, జామ, తోటల అభివృద్ధి స్థానికులకు ఈ తోటల లో ఉపాధి కల్పించుట, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్, ఎకరం భూమిలో మునగ పెంపకం మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ, మందా మంగమ్మ ఎంపీడీవో, గుంటి సత్యనారాయణ ఎంపీవో, సర్పంచ్ పద్మ, దేవిడ్ రాజు, ఐటీడీఏ ఏపీవో (సాధారణ) సురేష్, స్పెషల్ ఆఫీసర్ ఐటీడీఏ, పంచాయతీ కార్యదర్శులు ఎన్సిహెచ్ రఘు, భాష, ఉపేందర్, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, ఈసీ పిల్లి నాగరాజు, టి ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం

### -ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయటం తగదు
### -పార్లమెంట్ భద్రతపై చర్చ జరగాలి, -సిపిఎం నేత భూక్యా వీరభద్రం
### -22న దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలి...

వైరాసూర్యమేజర్ న్యూస్‌:
కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష ఎంపీల హక్కులను కాలరాస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ, పార్లమెంట్ భద్రత పై చర్చ జరగాలని పట్టుబట్టిన ఎంపీలను నిర్ధాక్షణంగా సస్పెండ్ చేయడం సరైనది కాదని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం తీవ్రంగా ఖండించారు. ఇప్పటికి 141 మంది ఎంపీలపై సస్పెన్షన్ విధించిందని, ఈ చర్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా అభివర్ణించారు, దేశ ప్రజల సమస్యలు, దేశ భద్రత పై పార్లమెంట్ లో చర్చించాల్సిన కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల పార్టీల ఎంపీల పై వేటు వేసి మూజువాణి ఓట్లతో తమకు



అనుకూలమైన చట్టాలను చేసుకుంటుందని ఆరోపించారు, కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ సంప్రదాయాన్ని ఉల్లంఘిస్తూ ఎంపీల హక్కులను కాలరాస్తూ సస్పెండ్ చేయటాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షా పార్టీల పిలుపులో భాగంగా ఈనెల 22న దేశవ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై బిజెపి అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించాలని ఆయన ఆయన ఒక ప్రకటనలో కోరారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

# ఖమ్మం రాజమండ్రి జాతీయ రహదారి పినపాక బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలకు శాశ్వత పరిష్కారం చేయాలి

### -విష వాయువులు నుంచి ప్రయాణికులను కాపాడాలి
### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



వైరాసూర్యమేజర్ న్యూస్‌:-
ఖమ్మం నుంచి రాజమండ్రి జాతీయ రహదారి పినపాక బ్రిడ్జి పై తరుచూ ఏర్పడుతున్న గుంతలకు శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో గుంతలు ఏర్పడి తరచూ ప్రమాదాలకు కారణమైన బ్రిడ్జి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు పరిశీలించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిడ్జి పై భారీ గుంతలు ఏర్పడటం అధికారులు వాటిని పూడ్చడానికి నేలల తరబడి కాలయాపన చేయడం జరుగుతుంది అని పూడిచిన వారం రోజుల్లో తిరిగి గుంతలు ఏర్పడటం ప్రమాదాలు జరగడం అనవాయితీ అయింది అని అన్నారు, గుంతలు సరిపోవు అని బ్రిడ్జి క్రింద, ప్రక్కన వైరా మున్సిపాలిటీ చేత్త పోసి నిప్పు పెట్టి కాల్చడం వల్ల రహదారిపై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు అని, ప్రమాదం జరిగినప్పుడు ముప్పై నిముషాలు, గంట పాటు వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు విష వాయువులు పిల్చి ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు బ్రిడ్జి గుంతలు శాశ్వత పరిష్కారం చేయకపోతే ఆందోళన పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గోపాలరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల31న ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయి కళాకారుల వన సమారాధన

### -మాటూరు పేట సీతారామాంజనేయ కళాపరిషత్ వ్యవస్థాపకులు గద్దం సుబ్బారావు

మధిర :సూర్య (మేజర్ న్యూస్)
ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరుపేట శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉదయం 10 గంటలకు మధిర మండలం ఆత్కూరు రామకృష్ణ మామిడి తోటలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయిలో ఉన్న కళాకారులకు వన సమారాధన ఏర్పాటు చేయనున్నట్లు రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ తెలిపారు. బుధవారం బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో కళాకారులకు కార్తీక వన సమారాధన ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు గద్దం సుబ్బారావు, గద్దం శ్రీనివాసరావు, సీనియర్ కళాకారులు టీవీ రెడ్డి, బాబ్లు, కళ్యాణపు పుల్లారావు, కురిచేటి సత్యనారాయణ, మేడా వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## గోసంరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

### - లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ నంబూరి మధు



సూర్య వైరా టౌన్(డిసెంబర్20):-
గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ నంబూరి మధు అన్నారు.బుధవారం క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక వేద పాఠశాల కన్యదారి హనుమాయమ్మ పుట్టినరోజు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గోవుల పెంపకం వల్ల మన ప్రకృతి నుంచి వచ్చే సమస్యల నుంచి దూరం చేస్తాయని అన్నారు. అనంతరం వేద పాఠశాలలోని గోశాలకు నెలకు అవసరమైన గో గ్రాసం వారి చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు,డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ చింత నిప్పు వెంకటేశ్వరరావు,మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు,చింతోజు సీత, కట్ల సురేష్, కన్యదారి హనుమాయమ్మ, శ్రీనివాసరావు దంపతులు రాధిక చెరుకూరి వాసవి, పాఠశాల శిష్య బృందం తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు .

## వ్యక్తి గుండె పోటుతో మృతి

### - చరవాణి ద్వారా నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి దయానంద్



కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (20) :
మండలపరిధిలోని హనుమాతండా గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మా తండా గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కురుషోత్ రవికుమార్ తండ్రి కురుషోత్ నాగేశ్వరరావు బుధవారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయాన్ని అదే గ్రామ పంచాయితీ సర్పంచ్ దరావత్ మోహన్నాయక్ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ చరవని ద్వారా నాగేశ్వరరావుకు ఘనంగా నివాళులర్పించారు అందులో భాగంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి , వారిని ఎటువంటి అధైర్యపడవద్దని వారికి భరోసాని కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ మోహన్నాయక్, మాజీ ఉప సర్పంచ్ హనుమంతరావు, ధరావత్ రవికుమార్ , బానోత్ రాంబాబు, భానోత్ లాల్ సింగ్, భానోత్ రమేష్, దరావత్ రవికుమార్, గ్రామ ప్రజలు వారి వెంట ఉన్నారు.

## తన పిన్నతల్లి సంతాప కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ దంపతులు..

### -ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు..

ఖమ్మం సూర్య ప్రతినిధి..
పువ్వాడ కృష్ణ సతీమణి అజయ్ కుమార్ పిన్ని పువ్వాడ పుష్పవతి దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి దంపతులు పువ్వాడ అజయ్ కుమార్ , సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి



పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.పాత కలెక్టరేట్ వెనుక గల వారి నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..అనంతరం సీక్వెల్ లో జరిగిన సంతాప సభకు హాజరై ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని స్మరించుకున్నారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ రాం బ్రహ్మం, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, తదితరులు ఉన్నారు.

# ఖమ్మం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం

## –సమావేశంలో పాల్గొని మాట్లాడిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం సూర్య ప్రతినిధి..**

మమత ఆసుపత్రి క్యాంపస్ లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు.ఎన్నికల ఫలితాల్ల తర్వాత మీ అందరితో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.గెలుపు ఓటములు అనేవి పక్క పక్కన తలుపు లాంటిది... ఎప్పుడు ఏ తలుపు మూసుకుంటుందో.. ఏ తలుపు తెరుచుకుంటుందో ప్రజల నిర్ణయం.రాజ్యాంగం రాసిన బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా ఎన్నికల్లో ఓడిపోయారు.అంబేద్కర్ ఓడిపోయినా ఆయన యొక్క విలువ తగ్గిందా... తగ్గలేదు కదా. ఇప్పుడు కూడా అంతే. గెలిచినపుడు పొంగిపోవడం.. ఓడినపుడు కృంగిపోకుడదు.అని అన్నారు..ఇందిరా గాంధీ, ఎన్టీఆర్ కూడా ఓడిపోయారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో కూడా ఓడిపోయారు.ప్రజల ఇచ్చిన తీర్పును హుందాగా స్వీకరించి.. గౌరవించాలి. ఓటమికి గల కారణాలను సరిచూసుకోవాలి. ఎన్నికల ప్రక్రియలో ఇది సర్వసాధారణం.ఏ డివిజన్లో చూసిన మనం చేసిన పని మనకు వచ్చిన ఓట్లు చాలా మైనస్ ఉంది. ప్రజల యొక్క ఆలోచనల నుంచి ఒక వేవ్ క్రియేట్ చేయబడింది.ఇంత వేవ్ లో కూడా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఒక సీటు కూడా రాలేదు.ఖమ్మం, వరంగల్, నల్గొండ మహబూబ్నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు గెలిచింది.సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి, వలసలను నివారించిన పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసిన దగ్గర కూడా తక్కువ సీట్లు వచ్చాయి.నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ ను పారదొలి, తాగునీరు, సాగునీరు ఇచ్చిన కూడా మనం ఒక్క సీటు కూడా గెలవలేదు.నాలుగు జిల్లాలో ప్రజలు డిఫ్రంట్ గా ఆలోచించారు. అనేక జిల్లాలో కాంగ్రెస్ ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయి.ప్రజలు మార్పు రావాలని కోరుకున్నారు. కాబట్టి ఈ ఫలితాలు వచ్చాయి అనిపిస్తుంది.ఒక్కొక్కసారి ప్రజల తీర్పు కూడా వినూత్నంగా ఉంటుంది. కెసిఆర్ గులాబి జెండా ఎత్తి, పార్టీ పెట్టిన రోజు.. అధికారమే పరమావధిగా పార్టీని స్థాపించలేదు.బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించింది. తెలంగాణ సాధన కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.2014 తర్వాత పార్టీని వేరే పార్టీలో కలపాల అని ఆలోచలు జరిగాయి.వచ్చిన తెలంగాణను అడ్డుకునే కుట్రలను చూసాము, సరిగా పరిపాలించుకోలేము అనే మాటలు విన్నము. అస్థిరత నుండి సుస్థిరత సాధ్యమైంది.తెలంగాణలో కొన్ని జిల్లాలలో ఒకరకంగా, మరికొన్ని జిల్లాలో మరికొరకంగా తీర్పునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ 80, 90 సీట్లు ఎక్స్పెక్ట్ చేశాయి.. కానీ ఆశించిన స్థాయిలో వాళ్ళకి సీట్లు రాలేదు



అన్నారు.హైదరాబాదులో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు. హైదరాబాదులో మూడు పార్టీల మధ్య ముక్కోనపు పోటీ జరిగిందన్నారు.ఖమ్మం, నల్గొండ జిల్లాలో స్ట్రైట్ ఫైట్ ఉండటం వల్ల కొంత నష్టం జరిగింది. 10ఏళ్ళు అధికారంలో ఉన్నప్పుడు కొత్త అసంతృప్తి, వ్యక్తిగత ఎజెండాలు వస్తాయి. ఒక్కరు ఇద్దరు చేసిన తప్పు, పొరపాటు వల్ల ఓటమి రాదు. ఏది ఏమైనా పార్టీ ముఖ్యం, ఈ పార్టీ అందరిది. ఇది మన సొంత పార్టీ.ప్రజల పక్షాన పోరాడటానికి కొన్ని రోజులు వెయిట్ చేయాల్సి ఉంటుంది.మహాలక్ష్మి పథకంలో అన్ని బస్సులు ఫ్రీ అన్నారు. ఇప్పుడు అన్ని బస్సుల్లో సదుపాయం కల్పించడం లేదు. కేవలం పల్లేవెలుగు, ఎక్స్ ప్రెస్ లో మాత్రమే ఇస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి తొమ్మిదో తారీఖు అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేస్తాను. ఇప్పుడే బ్యాంక్ లకు వెళ్లి రుణాలు తెచ్చుకోండి అని చెప్పారు. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచాల్సిన రోజుల్లో శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నారన్నారు.హామీలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల మీద అబాండాలు వేయటానికి శ్వేత పత్రాలు విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.హామీలు, గ్యారంటీలు ఇచ్చేటప్పుడు పరిస్థితులు ఏమిటో తెలుసుకోవాలి. ఇచ్చిన హామీలకు శ్వేత పత్రాలు అడ్డుకాకూడదు.హామీలకు ఆశపడి ప్రజలు ఓట్లు వేశారు. మీ హామీలకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వర్తించకూడదు ఇప్పుడు.కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది.. అనేక డిక్లరేషన్లు చేశారు. జాతీయ పార్టీ నిలబెట్టుకుంటుందా లేదా అనేది వేచి చూడాలన్నారు..కొన్ని పర్సనల్ ఏజెండాల కారణంగా ఓడిపోయాం. ప్రజల తీర్పును హుందాగా



స్వీకరిస్తున్న. ఎవరిని తప్పు పట్టను. ఓటమి బాధ్యత నేనే వహిస్తా. ఈ ఓటమిని నేను స్వీకరిస్తున్న, నేను చేసిన అభివృద్ధి ప్రజల్లో ఉంది. ప్రజలకు అన్ని తెలుసు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే సరిపోదు. మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి తప్పు జరిగితే చర్యలు తీసుకోవచ్చు.24 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో ఇటువంటి ఒడుదుడుకులు సహజం. అధికారంలో ఉన్న.. లేకున్నా.. ప్రజల పక్షంనే పని చేశాం.. ఇక ముందు పనిచేస్తాం.అన్ని ఊర్లో కంటే ఖమ్మం నియోజకవర్గంలో గ్లోబల్ ప్రచారం బాగా ఎక్కువగా జరిగింది.అనేక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 5 ఏళ్లకు మించి పరిపాలనా చేయలేదు... రాష్ట్రంలో కూడా అంతే.పార్టీ పట్ల నిబద్ధతతో, పరిస్థితులకు అనుకూలంగా పని చేయాలి. మనతో ఉంటూ ప్రత్యర్థి పార్టీలతో కలిసే వాళ్ళు కొందరు ఉంటారు.పార్టీ అభివృద్ధికీ, పార్టీ పునర్నిర్మానానికి, పునర్ వైభవానికి నావంతు బాధ్యత నేను నిర్వహిస్తా.రానున్న అన్ని ఎన్నికలకు అందరం సిద్ధంగా ఉండాలి. ఓటమిని హుందాగా స్వీకరించి కొంతకాలం వేచి ఉండాలి.అధికారంలో ఉన్నవాళ్ళు అవి చేస్తాం, ఇవి చూస్తాం అని అంటున్నారు. వాళ్ళు చేసేది కూడా ఏమీ లేదు ఇటువంటివి ఎన్నో చూశాం.రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పర్యటించి పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తా.ఖమ్మం తో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అక్కడ నాయకులతో కలిసి పర్యటించి ప్రజల పక్షాన నిలవాల్సిన బాధ్యత నాపై ఉంది. కెసిఆర్ గారు, కేటీఆర్ గారు నాయకత్వంలో ముందుకెళ్దాం. ప్రజల పక్షాన పోరాడటానికి మన దగ్గర అభివృద్ధి ఆయుధ సామాగ్రి చాలా ఉంది.ఓటమిని సవాల్ గా తీసుకుని, ప్రజల పక్షాన రెట్టించిన ఉత్సాహముతో పని చేసి పార్టీ ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, జడ్పీటిసి ప్రియాంక, %సూవీజ% చైర్మన్ దొరేపల్లి శ్వేత, %ఖవీజ% ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, %=జీజ% కృష్ణ, కార్పొరేటర్ లు, %దీ=సా% పార్టీ నగర కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో వైజ్ఞానిక ప్రపంచం



## – ఇన్స్పైర్ ను ప్రారంభించిన డీఈవో సోమశేఖర్ శర్మ
## – విద్యార్థులను విజ్ఞాన పరంగా నిత్యం ప్రేరణ చేయాలి... డీఈవో సోమశేఖర్ శర్మ
## – ఇన్స్పైర్ ను పర్యవేక్షించిన కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య , డైరెక్టర్ సుకన్య

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం ఇన్స్పైర్ ఎక్స్పోలో వైజ్ఞానిక ప్రపంచం ఆవిష్కృతమైంది. అణువు నుంచి అంతరిక్షం దాకా విద్యార్థుల సృజనకు దర్పణం పడుతూ 200 కు పైగా సైన్స్ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ఇన్స్పైర్ ఎక్స్పో ను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఈఓ సోమశేఖర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులను విజ్ఞాన పరంగా నిత్యం ప్రేరణ కల్పించాలని కోరారు. పాఠశాలలో చదివిన అంశాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసినట్లు అవుతుందన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులను విజ్ఞాన పోటీ ప్రపంచంలో ముందుండేలా తీర్చిదిద్దాలని కోరారు.ఈ ఇన్స్పైర్లో చిన్నారులు వివిధ అంశాలపై ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభకు దర్పణం పడుతున్నాయన్నారు.



స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు సైన్స్ నమూనాల గురించి అనర్గళంగా ఆంగ్లంలో వివరించడం పాఠశాల ఉత్తమ విద్యా విధానాన్ని తెలియజేస్తుందని వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పోను నిర్వహిస్తూ విద్యార్థుల సృజనను వెలికితీస్తున్నామని తెలిపారు. చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక , ఒలంపియాడ్ లు, సైన్స్ ఎక్స్పో, స్కూల్ డే లు , పిక్నిక్ ల నిర్వహణ, పర్వదినాలు, మహనీయుల ఉత్సవాలు నిర్వహించడం తదితర విభాగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరుకుల శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ ఇన్స్పైర్లో లో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బలాజికల్ సైన్స్, అంతరిక్ష యానం, తదితర విభాగాలలో 200కు పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. స్మార్ట్ విలేజ్, గగన్ యానం, సోలార్ ఎనర్జీ, నీటి పారుదల వ్యవస్థ, కాలుష్య నివారణ, బయో సైన్స్, మానవ శరీరం, గుండె చప్పుడు, జీర్ణ వ్యవస్థ, ట్రాఫిక్ రైన్ వాటర్ హార్వెస్టింగ్, ట్రాఫిక్ సాటిలైట్ కమ్యూనికేషన్, వ్యవసాయ పరికరాలు, మార్కెటింగ్ వ్యవస్థ, ఫుడ్ జోన్ కోర్ట్, తదితర ఎగ్జిబిట్స్ ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

# సొంతింటి కలను నెరవేరుస్తాము

- కార్మికుల హక్కుల ను రక్షించుకుందాం...
- ఒకే...ఒక్కసారి అవకాశం ఇవ్వండి.
- ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటెయ్యండి .
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మందా నరసింహ రావు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి బొగ్గు బావుల వద్ద, కార్పొరేట్ ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వద్ద బుధవారం పిట్ మీటింగ్‌లు, గేట్ మీటింగులను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జె.రమేష్‌లు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేరలంటే సీఐటీయూ సంఘాన్ని గెలిపించాలన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా సిఐటియుసి యూనియన్‌నీ గెలిపించాలని, సింగరేణి ప్రైవేటు పరం చేస్తున్న యూనియన్లను ఓడించేందుకు ప్రతి కార్మికుడు సిద్దంగా ఉండాలని కోరారు. ఒక్కసారి సీఐటీయూని గెలిపిస్తే , కార్మికుల సత్తా చాటుతామన్నారు. పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్‌ను రద్దు చేయాలన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలకు అడ్డుకట్ట వేయాలంటే సిఐటియుని గెలిపించాలన్నారు. యాజమాన్యానికి తలొగ్గి, కార్మికుల జీవితాలను తాకట్టు పెట్టే సంఘాలకు తగిన గుణపాఠం చెప్పాలని, సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సొంత ఇంటి కల కోసం, సింగరేణిలో జరుగుతున్న అవినీతి కార్యకలపాలని అరికట్టేందుకోసం కృషి చేస్తున్న సిఐటియుని గెలిపించాలని కార్మికులను కోరారు. ఇప్పటివరకు అధికారంలో ఉన్న యూనియన్లు కార్మికుల హక్కులు కాలరాసే విధంగా సింగరేణి సంస్థను బొగ్గు బ్లాక్లుగా వేరుచేసి ప్రైవేటుపరం చేసే పద్ధతికి శ్రీకారం చుట్టాయన్నారు. కార్మికులు కష్టపడి తమ రక్తాన్ని చమట చుక్కగా చేసి శ్రమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు అండగా నిరంతరం సిఐటియు నిలబడిందన్నారు. ప్రైవేటీకరణను కార్మికుల హక్కుల కాపాడేందుకు సిఐటియు కృషి చేసిందని గుర్తు చేశారు. వేతన ఒప్పందాల విషయంలో కార్మికులకు న్యాయం చేసే విధంగా జేబీసీసీఐ సమావేశాల్లో గట్టిగా కోట్లాడి హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. కాబట్టి సీఐటీయూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నాయకులు వై.వెంకటేశ్వరరావు, సురం ఐలయ్య, కర్ల వీరాస్వామి, వెంకన్న, కే.రమేష్‌బాబు, నాజర్, సమ్మయ్య, రామ్మూర్తి, డి.వీరన్న, భూక్య రమేష్, లిక్కి బాలరాజు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల ఉత్తమ గృహాల ఎంపిక



ఇల్లందు, సూర్య(మేజర్‌న్యూస్)– సింగరేణి దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ రకాల పోటీల్లో భాగంగా సింగరేణి కార్మికులు నివసిస్తున్న ఉత్తమ గృహాలను పరిశీలించారు. స్థానిక ఓల్డ్ కాలనీ, జెకె కాలనీ లోని సింగరేణి అధికారుల, ఉద్యోగుల క్వాటర్స్ లను బుధవారం నాడు ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు రవికుమార్, శివ కుమార్,క్రిష్ణ తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా హరిత గృహాలు ఎంపిక కోసం క్వాటర్ల ఆవరణలో పెంచుతున్న మొక్కలు, పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా తీర్చిదిద్దిన గృహాలను పరిశీలించి పర్యావరణహితంగా పచ్చదనంతో కళకళ లాడే ఉద్యోగుల క్వాటర్లను ఎంపిక చేసారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సింగరేణి దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం.**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – రానున్న సంవత్సరంలో మార్చి 3 తేదీ నుండి 6 తేదీ వరకు ఖమ్మంలో జరిగే మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం పిలుపునిచ్చారు. పరిధిలోని గౌర్రె గౌర్రెగుట్ట గ్రామంలో బుధవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముద్దా బిక్షం మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంద విప్లవ పార్టీ సమ సమాజం నూతన ప్రజాస్వామిక సోషలిస్టు రాజ్యం కావాలనే ఆశయంతో పని చేస్తున్న పార్టీ అని అన్నారు. ఈ క్రమంలోనే కార్మికులు వ్యవసాయ కార్మికులు, రైతుల శ్రేయస్సు కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన పార్టీ అని అన్నారు మైనార్టీ వర్గాల పై జరిగే దోపిడి అణిచివేతకు ఎన్నో పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ దిశలోనే ఖమ్మంలో మార్చి మహాసభలకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా పంథ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోగినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపుడి రాము, నూప భాస్కర్, జిల్లా నాయకురాలు తోడెం దుర్గమ్మ, మండల నాయకులు తాటి సత్యం, కాకా రమేష్, స్థానిక సర్పంచ్ వాడే జయ, చాప ముత్యాలరావు, సున్నం కృష్ణ, సున్నం లక్ష్మి, ముత్యాల రావులమ్మ,సోయం రాములమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## న్యూస్ లీడర్ పగడాల చందు మాతృమూర్తి వియోగం.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణములోని స్టేషన్ బస్తీకి చెందిన లోకల్ సిటీ న్యూస్ రీడర్ పగడాల చందు మాతృమూర్తి ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు 1995 సంవత్సరంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా పనిచేసిన సరోజినీ దేవి బుధవారం సాయంత్రం పరమపదించినారు. ఆమె అంతక్రియలు 21వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతాయని ఆమె కుమారుడు పగడాల చెందు తెలిపారు.

## ఎమ్మెల్యే పాయ ని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి



అశ్వాపురం ,సూర్య(మేజర్ న్యూస్) – ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజక వర్గ ఎమ్మెల్యే గా భారీ మెజారిటీతో విజయం సాధించిన పాయం వెంకటేశ్వర్లు ని దోస పాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు బుధవారం వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## డిప్యుటేషన్ల రద్దును నిలుపుదల చేయండి

**– హై కోర్టుకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ విజ్ఞప్తి**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెంలో కోర్టు సిబ్బంది కొరత కారణంగా, ఖమ్మం జిల్లా నుంచి డిప్యుటేషన్‌పై పంపిన 18 మంది సిబ్బంది యొక్క డిప్యుటేషన్లను రద్దు చేస్తూ తెలంగాణా హైకోర్టు ఈ నెల 14న జారీ చేసిన ఉత్తర్వులను నిలుపుదల చేయాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ కుమార్ మక్కడ్, రావిలాల రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, తెలంగాణ హై కోర్టు జడ్జి జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్ ను బుధవారం ఉదయం హై కోర్టులోని ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు జడ్జిని బార్ అసోసియేషన్ తరపున శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించారు. కొత్త సిబ్బంది నియామకం జరిగే వరకు ఖమ్మం జిల్లా నుంచి డిప్యుటేషన్‌పై పని చేస్తున్న 18 మంది సిబ్బంది యొక్క డిప్యుటేషన్ రద్దు చేయరాదని కోరుతూ ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించిన జస్టిస్, సానుకూలంగా స్పందిస్తూ, న్యాయవాదులకు, న్యాయమూర్తులు, కక్షిదారులకు ఇబ్బంది ఏర్పడకుండా తగు చర్యలు చేపడతామని హామీనిచ్చారు. తదనంతరం భద్రాద్రి వాసి అయిన జస్టిస్ నగేష్ భీమపాక ను కలిసి సమస్య యొక్క తీవ్రతను వివరించగా, సమస్య పరిష్కారంలో తోడ్పాటు నందిస్తానన్నారు. హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (అడ్మిన్) బాలభాస్కర్‌ను కలువగా, ఈ సమస్య విషయమై నోట్ తయారు చేయమని తమకు జస్టిస్ వేణుగోపాల్ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయని ధృవీకరించారు. ఈ మొత్తం కార్యక్రమంలో తమ వెంట ఉండి తమకు సహాయపడిన హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్ రావుకు రమేష్ కుమార్ మక్కడ్, రావిలాల రామారావు కృతజ్ఞతలు తెలిపారు.



# స్టార్టప్‌ల రక్షణకు తీసుకున్న చర్యలేమిటీ ?

**- స్టార్టప్ లకు ఇస్తున్న ప్రోత్సహాలేమిటీ ?**
**-లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**




**న్యూఢిల్లీ / హైదరాబాద్ / ఖమ్మం, డిసెంబర్ 20:**
దేశంలో చాలా స్టార్టప్‌లు వివిధ కారణాల వల్ల సరిగా నిలదొక్కుకోలేకపోతున్నాయనేది వాస్తవమేనా? అలా అయితే అందుకు గల కారణాలను సవివరంగా రాష్ట్రాల వారీగా తెలియజేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీ నామ నాగేశ్వరరావు లోక్ సభలో బుధవారం స్టార్టప్ లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వాన్ని లిఖిత పూర్వకంగా ప్రశ్నించారు. గత ఐదేళ్లలో రాష్ట్రాలు, యూటీల వారీగా దేశవ్యాప్తంగా పనిచేస్తున్న , మూసివేయబడిన, గుర్తింపు పొందిన స్టార్టప్‌ల వివరాలు వెల్లడించాలని నామ కోరారు.వివిధ రకాల ఒత్తిడిలో కొట్టుమిట్టాడుతున్న స్టార్టప్‌లను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా ? అని నిలదీశారు.చాలా కారణాలు వల్ల నేడు దేశంలో ఇబ్బడిముబ్బడిగా ప్రారంభమైన స్టార్టప్ లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుందని, సమస్యలు నుంచి వాటిని గట్టెక్కించి, ఆదుకునేందుకు ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటో వెల్లడించాలని నామ కేంద్రాన్ని నిలదీశారు. అసలు దేశంలో ఎన్ని స్టార్టప్ ఉన్నాయని ప్రశ్నించారు.ప్రస్తుతం వాటి పరిస్థితిని సభముందుంచాలని అన్నారు. ఈ విషయమై కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖా మంత్రి సోమ్ పర్కాష్ సమాధానం ఇస్తూ దేశంలో ఇన్నోవేషన్ ల బలోపేతం, స్టార్టప్ ల ప్రోత్సాహం ,వాటి పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నెలకొల్పాలనే లక్ష్యంతో జనవరి 16, 2016లో స్టార్టప్ ఇండియా ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 2016లో 300కి పైగా ఉన్న స్టార్టప్ లు నేడు 1,14,902కి చేరుకున్నాయని చెప్పారు. దేశంలో గుర్తింపు పొందిన స్టార్టప్ లు 26, 360 దాకా ఉన్నాయని తెలిపారు. 2018లో తెలంగాణా లో గుర్తింపు పొందిన స్టార్టప్ లు 446 ఉంటే నేడు వాటి సంఖ్య 1792 దాకా ఉందన్నారు. ఇవి అత్యధికంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడులో ఉన్నాయన్నారు.ఎస్ఐఎస్ఎఫ్ఎస్, ఎఫ్ఎఫ్ఎస్, సి.జి. ఎస్ఎస్ తదితర పథకాల ద్వారా వాటిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో ఒక సలహా మండలిని కూడా ఏర్పాటు చేసి, స్టార్టప్ లను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.వివిధ పథకాలు ద్వారా నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను రూపొందించామన్నారు. సులభతరమైన వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం వివిధ సంస్కరణలను అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.

# దోపిడిపై చైతన్యం చేయటమే కమ్యూనిస్టుల కర్తవ్యం

**-నిఖార్సైన కార్యకర్త తమ్మిశెట్టి బిక్షం - సీపీఎం నేత భూక్యా వీరభద్రం**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 20)సమాజంలో దోపిడికి గురవుతున్న ప్రజలను చైతన్యం చేసి దోపిడి నుండి విముక్తి చేయటమే కమ్యూనిస్టుల కర్తవ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు.బుధవారం కారేపల్లి మండలం మాణిక్యారం వడ్డెరగుంపులో ఇటీవల మృతి చెందిన సీపీఎం కార్యకర్త అమరుడు తమ్మిశెట్టి బిక్షం కుటుంబాన్ని సీపీఎం నాయకులు పరామర్శించారు. బిక్షం చిత్రపటానికి నివాళ్లు అర్పించిన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు భాగమని కమ్యూనిస్టులు వాటిని వినియోగించుకోవటం ద్వారా ప్రజలను జాగృతులను చేయటంలో మంచి చెడ్డలను వివరించటం చేస్తాయన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యంతో పేదలకు మరింత న్యాయం చేసే అవకాశం కల్గుతు oదన్నారు.అమరుడు తమ్మిశెట్టి బిక్షం నిఖార్సైన కార్య కర్త అని సీపీఎం ఇచ్చిన ప్రతి పోరాటంలో భాగస్వామి అయ్యేవాడన్నారు.తమ్మిశెట్టి బిక్షం అని నిత్యం పార్టీ అభివృద్ధికి పరితపించేవాడన్నారు.బిక్షం మృతి మాణిక్యారం ప్రాంతంలో పార్టీకి తీరని లోట న్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర,నాయకులు మాలోత్ రాంకోటి,భూక్యా రమేష్,చల్లా మల్లమ్మ, వెంకన్న,భూక్యా కృష్ణకాంత్, తమ్మిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

# గోసంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది

**- పెనుగొండ ఉపేందర్ రావు**



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
గోసంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని గోవులు పెంపకం వలన మన ప్రకృతి నుంచి సంభవించే సమస్యల నుండి దూరం చేస్తాయని వైరాలైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు. అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీడీజీ- టూ సంబారు మధు అన్నారు స్థానిక వేద పాఠశాల యందు కన్యదారి హనుమాయమ్మ జన్మదినం సందర్భంగా వేద పాఠశాలలోని గోశాలకు నెలకు అవసరమైన గో గ్రాసం అందిస్తూ వారు మాట్లాడినారు. గోవుల నుండి నుండి లభించే వివిధ పదార్థాల వలన ఆరోగ్యంతో పాటుప్రకృతి సమూల్యత ఏర్పడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు.చింత నిప్పు వెంకటేశ్వర రావు. చింతోజు నాగేశ్వరరావు, చింతోజు సీత, కట్ల సురేష్, కన్యదారి హనుమాయమ్మ, శ్రీనివాసరావు దంపతులు రాధిక చెరుకూరి వాసవి, పాఠశాల శిష్య బృందం తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారుతెలియజేసినారు.

# లక్ష్యా టాలెంట్ స్కూల్లో సెమీ క్రిస్టమస్ సంబరాలు

**- అలరించిన చిన్నారులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
వి యం బంజర్ లక్ష్య టాలెంట్ స్కూల్లో సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్య టాలెంట్ స్కూల్ ఆవరణమంతా క్లాస్ రూమ్ లు అందంగా అలంకరించి క్రిస్టమస్ పండుగ ముందుగానే వచ్చిన వాతావరణంతో నిండిపోయింది. స్టార్స్ ను చేతిలో పట్టుకొని క్రిస్టమస్ పాటలను విద్యార్థినీ,విద్యార్థులు ఆలపిస్తూ....క్రిస్మస్ తాత వేషధారణలతో నూతన వస్త్రాలు ధరించి సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరిపారు. లక్ష్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయలతో పాటు మత సామరస్యానికి ప్రతీకగా అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలలో విద్యార్థులకు పండుగల విశిష్టత తెలియపరచే విధంగా ఉపాధ్యాయులతో పండుగల పట్ల అవగాహనతో పాటు సాంప్రదాయ పద్ధతులు దుస్తులు ధరించే విధానం తెలుపుతూ... మినీ క్రిస్మస్ ను ఘనంగా జరుపుకున్నారు. లక్ష్య స్కూల్ ప్రిన్సిపల్ ఈశ్వర్ క్రిస్మస్ పండుగ పండుగ ప్రపంచ దేశాలు జరుపుకొనే అతి పెద్ద పండుగ అని క్రిస్టియన్ సోదరులు సంబరంగా చర్చ్ లను విద్యుత్ దీపాలతో అలంకరించి ఘనంగా జరుపుకొంటారనీ విద్యార్థులకు తెపారు. లక్ష్య స్కూల్ విద్యార్థులు క్రిస్మస్ కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ కు స్కూల్ విద్యార్థులు అధ్యాపక బృందానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ 138వ వార్షికోత్సవం పురస్కరించుకుని

**-1380.00 రూపాయలు విరాళాన్ని అందించిన**
**-పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోని కొరట్ల గూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ కాంగ్రెస్ బచ్చలకూరి నాగరాజు పార్టీ 138 వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని 138 గుణకాలలో పార్టీ నాయకులు,కార్యకర్తల నుంచి విరా ళాలు సేకరిస్తున్నారు.అందులో భాగం గా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి తన వంతుగా 138 0/- రూపాయల విరాళాన్ని పార్టీకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు. పార్టీ కోసం ఏ త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. పార్టీ బలోపేతానికి సహాయం అందించడం ఆనందంగా ఉందని వెల్లడించారు.

# లోనలోటారం... పైనపటారం!

- లాభాలొస్తున్నాయి....
ఏమవుతున్నాయో... ఏమో...
- మితిమీరినా.. రాజకీయ జోక్యమేనా...
- ఎదుగుబొదుగు లేని సింగరేణి సంస్థ
- నూతన భూగర్భగనులు వస్తాయంటారే... కానీ
- ఓపెన్‌కాస్ట్ గనుల వేలంలో యాజమాన్యం ఎందుకు పాల్గొనదు




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి కంపెనీ చూపరులకు బాగానే కనిపిస్తున్నప్పటికి సంస్థ ఆర్థిక పరిస్థితి మాత్రం అంతంతా మాత్రంగానే ఉంటుందన్న సర్వత్ర వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కార్మికవర్గం ప్రతి ఏడాది కష్టించి బొగ్గ ఉత్పత్తి సాధించడంలో ఘనపాటిగా నిలుస్తుండటంతో సంస్థకు వేలాది కోట్ల రూపాయాలు లాభాలు కూడా గడిస్తున్నామంటూ యాజమాన్య లెక్కలు ద్వారా తెలుస్తోంది. వచ్చిన లాభాల్లో నుండి కార్మికవర్గానికి ప్రతి ఏడాది 1, 2 శాతం మేరకు లాభాల బోనస్‌లను యాజమాన్యం పెంచుతూ అందిస్తుంది. అయిన సంస్థ ఆర్థిక లోటుపాట్లను ఎదుర్కొంటుందని కార్మికసంఘాల నాయకులు వ్యాఖ్యనిస్తున్నారు. సింగరేణి విస్తరించి ఉన్న 6 జిల్లాల్లో గల బొగ్గుగనుల ఎఫెక్టివ్‌గా ఉన్న గ్రామాల్లో గత కొన్నేళ్ళుగా యాజమాన్యం రోడ్ల మరమత్తులతో పాటు మంచినీటి సౌకర్యం కల్పిస్తూనే ఉంది. అయితే మహిళలకు కుట్టుమిషన్ నేర్పడం, అల్లికలు, ముగ్గులు వేయడం వంటివి నేర్పుతుంది. అంతేకానీ ఉన్నత విద్యలతో పాటు ఇంజనీరింగ్, ఐటిఐ వంటి చదువులు చదువుకున్నప్పటికి వారికి ఉద్యోగావకాశాలు కల్పించడంలో వారికి విఫలమైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2017లో జరిగిన గుర్తింపుసంఘం ఎన్నికల్లో సుమారు 48 వేలమంది కార్మికులు, ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అయితే ఈ నెల 27న జరుగుతాయనుకుంటున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో యాజమాన్యం విడుదల చేసిన ఓటర్ల జాబితా ప్రకారం 41 వేల మంది మాత్రమే సంస్థలో ఉద్యోగం చేస్తున్నారంటూ లెక్కలు తెలిపింది. అంటే తెలంగాణ స్వరాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న సింగరేణి దినాదినాభివృద్ధి చెందుతుంది అనుకున్న తెలంగాణ ప్రజలకు ఈ లెక్కలు చూస్తే మతి పోవాల్సిందే. భవిష్యత్తులోనైనా.. సింగరేణి సంస్థకు పూర్వ వైభవం వచ్చే అవకాశాలున్నాయా... లేవా... అన్న నిరుద్యోగ యువతలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- మితిమీరినా రాజకీయ జోక్యమేనా...

130 యేళ్ళ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో కేంద్ర మంత్రులు కానీ.. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు సైతం సింగరేణి సంస్థలో ఎలాంటి జోక్యం చేసుకోకపోవడం వలన సంస్థ అనేక నష్టకష్టాలతో పాటు అటుపోట్లను కూడా ఎదుర్కొని ఒక రకంగా చెప్పాలంటే నిలబడింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనంతరం సింగరేణి సంస్థలో 51 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వానికి ఉండటంతో దానిని ఆసరా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వంలోని పాలకులు, అధికారులు సైతం ఈ సంస్థ మాదే.. తాము చెప్పినట్లు నడవాల్సిందే అంటూ యాజమాన్యంపై హుకూం జారీ చేసిన సంఘటనలు కోకొల్లలు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కేంద్ర ప్రభత్వం అనుమతితో నియమించబడిన ప్రతి ఐఎఎస్ అధికారి రెండేళ్ళకొకసారి మారుతూ వచ్చారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించాక 8 యేళ్ళ కాలం పాటు ప్రస్తుతం ఉన్న సి అండ్ ఎండి నేటికి కొనసాగుతున్నారు. అంతేకాకుండా సింగరేణికి సిఎండిగా పనిచేసి పదోన్నతిపై కోలిండియా చైర్మన్ స్థాయికి వెల్లిన ఒక ఉన్నతాధికారిని ప్రత్యేకంగా సింగరేణి పర్యవేక్షణ కోసం నియమించడంతో ఆయన సలహాల మేరకు సంస్థను ముందుకు నడుపుతున్నారు. రెండేళ్ళ క్రితం కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఎండిసి సంస్థ చైర్మన్‌గా నియమించేందుకు ఏడుగురు ఐఎఎస్ అధికారులు పరీక్షలు వ్రాసి తమ ప్రతిభను చాటుకోవాలనుకోగా అందులో సింగరేణి సిఎండి ఎంపికైనట్లు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం జోక్యంతో ప్రస్తుత సిఎండి ఎన్‌ఎండిసి చైర్మన్‌గా నేటికి బాధ్యతలు స్వీకరించలేదు. దీని వలన కార్మికవర్గం, కార్మికసంఘాల నాయకులు అనేక వత్తిళ్ళకు గురయ్యారు. సంస్థలో మితిమీరినా రాజకీయ జోక్యం వలన సంస్థకు లాభాలు వస్తున్నప్పటికి అవసరానికి ఉపయోగపడటం లేదని విమర్శలున్నాయి. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ పేరుతో కోల్‌బెల్ట్ ప్రాంతాల్లోని గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నప్పటికి అవి సక్రమంగా వినియోగం కావడంలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. అంతేకాకుండా సంస్థ ఉత్పత్తి చేసిన బొగ్గును రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థలకు సరఫరా చేస్తున్నప్పటికి అందుకు సంస్థకు సుమారు రూ.26 కోట్లు బకాయి సొమ్ము చెల్లించాల్సి ఉంది. అలాగే భూగర్భ గనులు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఏడాది ప్రకటనలు చేయడమే తప్ప అవి ఆచరణకు నోచుకోవడం లేదు. అలాగే వివిధ రాష్ట్రాల్లో ఓపెన్‌కాస్ట్ బొగ్గగనులను కేంద్ర బొగ్గ మంత్రిత్వశాఖ వేలంపాటను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ వేలంపాటలో పాల్గొనవద్దంటూ యాజమాన్యంపై వత్తిడి చేయడంతో నిలిచిపోయాయి. సింగరేణి సంస్థ ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నప్పటి యాజమాన్యం రాజకీయ జోక్యంతో కిమ్మనకుండా కూర్చుందన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనా సింగరేణి సంస్థకు రాజకీయ జోక్యం లేకుండా ఆర్థికపరిస్థితి మెరుగుపడే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరముందని జాతీయ కార్మికసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# హెచ్‌ఎంఎస్‌కి ఓటు ద్వారా సహకరమందించాలి

- గేట్‌మీటింగ్‌లో హెచ్‌ఎంఎస్ నాయకులు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి సంస్థ వ్యాప్తంగా కార్మికులకు జరిగిన అన్యాయాలను వారి పక్షాన నిలబడిన హెచ్‌ఎంఎస్ యూనియన్ పోరాట పటిమను గుర్తించాలని, కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి హెచ్‌ఎంఎస్ సంఘం గుర్తింపు సంఘంగా ఏర్పడడం కోసం ఓటు ద్వారా సింగరేణియుల సహకారం అందించాలని కోరారు. బుధవారం సింగరేణి కార్పొరేట్లో గల మెయిన్ వర్క్ షాప్‌లో హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పెడచెవిన పెట్టి కార్మిక శక్తి నిర్వీర్యం చేసిన సంఘాలను ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని, కార్మికులను ఎస్‌ఎంఎస్ నాయకులు పిలుపునిచారు. అంతేకాకుండా మొదటి దఫా నుండి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఒకసారి ఐఎన్టీయూసీ, రెండుసార్లు టీబీజీకేఎస్, మూడుసార్లు ఏఐటీయూసీ సంఘాలను గెలిపించడం మూలాన కార్మికులకు ఎటువంటి లాభం జరగలేదని, ఉన్న హక్కులను నిర్వీర్యం చేశారని రాజకీయ పార్టీ తొత్తు సంఘాలైనటువంటి సంఘాలను విడనాడి కార్మికులే అధిష్టానంగా కార్మిక సమస్యలే అజెండాగా నిత్యం కార్మికుల కోసం పోరాడే హెచ్‌ఎంఎస్ యూనియన్ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రమణరావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోడ రమేష్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ యాకూబ్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్, సెంట్రల్ కమిటీ సభ్యులు గంగాధర్ పాల్గొన్నారు.

## నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచ్..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) - మండల కేంద్రంలో హరితహారం నర్సరీ 2023- 24 సంవత్సరానికి సంబంధించిన నర్సరీ పనులను పంచాయతీ సర్పంచ్ బోడా పద్మ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకమైన పూజలు చేసి మొక్కల పెంచుటకు బ్యాగులలో మట్టిని నింపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం నర్సరీ ద్వారా 11 వేల మొక్కలు పెంపకం చేసి హరితహారానికి అందజేశామని, ఈ సంవత్సరం 11,000 మొక్కలు పెంచి హరితహారానికి సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్సా వెంకటేశ్వరావు, కార్యదర్శి ఖాదర్ మియా, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సురక్షితంగా కాన్పులు చేయాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని సులానగర్ ప్రాథమిక వైద్యశాలను జిల్లా వైద్యాధికారి శిరీష బుధవారం పరిశీలించారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి సురక్షితంగా కాన్పులు నిర్వహించాలని సూచించారు. సులానగర్ వైద్యశాలలో పిఓ ఎంహెచ్‌ఎన్ డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో స్టాప్ నర్సులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమమును సందర్శించి పలు సూచనలు చేశారు. స్టాఫ్ నర్స్ వైద్యశాలలో కాన్పుల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంను టిఓటి డాక్టర్ దుర్గ భవాని , ఎంసి హెచ్ డాక్టర్ చైతన్య, డిపిహెచ్‌ఎల్ అన్న మేరీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు భద్రాచలం విచ్చేయు భక్తులకు సమాచార కర పత్రం ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ తయారు చేసిన సమాచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల సమాచారాన్ని భక్తులు తెలుసుకోవడానికి ఈ కరపత్రం ఉపయోగపడుతుందన్నారు. ఈ కరపత్రంలో దేవస్థానానికి సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు బస్సులు, రైళ్లు సమాచారం, ప్రసాదపు కౌంటర్లు, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలాలు, ప్రాథమిక వైద్య కేంద్రాలు తదితర సమాచారం పొందుపరచడం జరిగిందని చెప్పారు. అలాగే భక్తులకు సమాచారం అందించడానికి సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఆర్వో శ్రీనివాస్, జడ్పి సీఈఓ విద్యాలత, వైద్యాధికారి డాక్టర్ శిరీష, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సహంగా జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యంలో చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్‌లో జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలను జిల్లా యువజన క్రీడల అదికారి ఎం.పరంధామరెడ్డి క్రీడా జండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బముగా అయన మాట్లడుతూ జిల్లా లో 400 మీటర్ల సింథటిక్ ట్రక్‌కు అనువైన స్తలాన్ని సేకరించి నిర్మణాన్ని చేస్తామని తెలిపారు. జిల్లా నలుమూలలనుండి సుమారు 250 మంది బాలబాలికలు ఉత్సహంగా పాల్గొన్నారు. అనంతరము జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ కంచెర్ల చంద్రశేఖర్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిలు హాజరై మాట్లాడారు. కార్మిక ప్రాంతంలో క్రీడల అభివృదికి క్రీడా మైదానాలు అవసరమని తద్వారా మంచి క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. ఆథ్లెట్లు సబ్ జూనియర్ స్థాయి నుండి క్రీడలలో మంచి కోచ్‌లతో సాధన చేయటం ద్వారా జాతీయ పోటిలలో పతకాలు సాదించాలని తెలిపారు. అంతేకాకుండా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 400 మీటర్స్ సింథటిక్ ట్రాక్ నిర్మాణం కొరకు కృషి చేస్తానని హామీనిచ్చారు. రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాసపల్లి రాజెందర్ ప్రసాద్ అద్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల నుండి టీం ఎంపిక చేసి గుజరాత్ రాష్ట్రంలో జనవరిలో జగబోవు జాతీయ అంతర్జ జిల్లాల అథ్లెటిక్ పోటీలకు పంపుతామని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ పోటీల్లో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాద్యులు కాసిం హుసేన్, ఆదినారాయణ, జిల్లా ఆథ్లెట్ కోచ్‌లు పి.నాగేందర్, సనంద కోరి, జన్ను గిరిప్రసాద్ ,అక్బర్, సిందు, అథ్లెటిక్ ఫెడరేషన్ అబ్సర్వర్ బి.నాగమణి, జిల్లాలోని చిన్నారులు ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు.

# దమ్ము చక్రాలు రోడ్లపై తిప్పితే కేసులు నమోదు చేస్తాం



**– ఎంపీఓ వెంకటేశ్వరరావు**

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రధాన రహదారులతోపాటు, పంచాయతీ రహదారులపై దమ్ము చక్రాలు రోడ్లపై తిప్పితే కేసులు నమోదు చేస్తామని ఎంపీఓ వెంకటేశ్వరరావు హెచ్చరించారు . బుధవారం పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు రోడ్డు ఇరువైపులా శుభ్రం చేసే పనులను పరిశీలించారు. డ్రైనేజీ వరకు ఉన్న దుకాణాలను సైతం తొలగించాలని సెక్రటరీలను నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్టుగా తెలియజేశారు. 23 గ్రామపంచాయతీల సిబ్బందిచే ఈ బయ్యారం గ్రామపంచాయతీలో రహదారులను శుభ్రం చేసే ప్రక్రియ ప్రారంభించామన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకొని రావాలని లేదా ఫిర్యాదు రూపంలో అందజేయాలని ఎంపీఓ కోరారు. గ్రామపంచాయతీలో తమ పరిధిలో గల సమస్యలపై సెక్రెటరీ లు స్పందించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఐదు సంవత్సరాలుగా ఈ బయ్యారం గ్రామపంచాయతీ ప్రధాన రహదారిపై దుమ్ము పేరుకు పోయి ప్రజలు ఇబ్బంది పడటంపై అనేక ఫిర్యాదులు రావడంతో 23 గ్రామ పంచాయతీల సిబ్బంది సహకారంతో క్లీనింగ్ పనులు చేపట్టామన్నారు. మరో రెండు రోజులు పనులు కొనసాగుతాయని తెలియజేశారు. సహకరిస్తున్న సెక్రటరీలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థులు




ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. అథ్లెటిక్స్ అండర్–14, అండర్–16 600 మీటర్ల పరుగుపందెంలో పి.అఖ్విలస్వాయి, టి.దివ్యశ్రీలు బంగారు పతకాలను, అండర్–12, అండర్–16 600 మీటర్ల పరుగుపందెంలో పి.లోహిత, ఎన్‌భావన వెండిపతకాలను, అండర్–14, అండర్–16 600 మీటర్ల పరుగుపందెంలో ఐ.శ్రీహర్షిత, టి.దివ్యశ్రీలు బ్రౌంజ్ పతకాన్ని గెలుపొందారు. అదేవిధంగా అండర్–14 లాంగ్‌జంప్ విభాగంలో కె.ఇందు వెండి పతకాన్ని గెలుపొందడం జరిగింది. అండర్–17 కబడ్డీ ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో ప్రణతిశ్రీ, సుమాంజలి, విజయకుమారిలు, అండర్–17 సాఫ్ట్‌బాల్ పోటీల్లో, అండర్–17 హాకీ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు హన్మకొండలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రధానోపాధ్యాయులు సునీత, పిడి నాన్సీ, పిఈటి సుజాత, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఢిల్లీ గడ్డ పైన మాదిగల మహా ధర్నా

**పాల్గొన్న గద్దల రమేష్**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఎస్సీ వర్గీకరణ చేయాలని న్యూఢిల్లీలో రెండవ రోజు జంతర్ మంతర్ దగ్గర తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కోసం మహా ధర్నా కార్యక్రమం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియం జేఏసీ యూత్ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడీ మాట మార్చకుండా, కమిటీలతో కాలయాపన చేయకుండా ఈ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి, జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ వర్గీకరణ ఉద్యమం ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ మాదిగ జనాభా భారీగా పెరిగిందని దానిని దృష్టిలో ఉంచుకొని జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, లేనియెడల మాదిగ సమాజం తీవ్రంగా నష్టపోతుందని గద్దల రమేష్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడం ఇంకా ఆలస్యమైతే మాదిగ జాతి తీవ్రంగా నష్టపోతుందని మాదిగలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకోవద్దని హైదరాబాదులో ఇచ్చిన మాట ప్రకారం మోడీ గారు వర్గీకరణ హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దులతిరుమల్ రావు, ఆదూరిరవి, దీపంగి వెంకటరమణ, రావులపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో హుండీ ఆదాయం లెక్కింపు

**– 86 రోజులకు రూ. 26.72 లక్షలు**



పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో భక్తులు వేసిన మొక్కులు, కానుకలు గల హుండీలను కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి. భేల్ సింగ్‌ల పర్యవేక్షణలో బుధవారం విప్పి లెక్కించారు. సెప్టెంబర్ 25 నుండి ఈ నెల 19 తేదీ వరకు 86 రోజులకు గాను మొత్తం రూ.26,72,768/– లు వచ్చాయని కార్యనిర్వాహణాధికారి ఎన్.రజనీకుమారి తెలిపారు. అదేవిధముగా హుండీలలోని 430 గ్రా॥ 500మి॥ గ్రా మిశ్రమ బంగారము, 5 కిలోల 15 గ్రా॥ల వెండి వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్, స్టాఫ్, రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసు సిబ్బంది, ధర్మకర్తలమండలి అధ్యక్షులు మహిపతి రామలింగం, సభ్యులు ఎస్‌విఆర్‌కె.ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, చింతా నాగరాజు, కిలారు నాగమల్లేశ్వరరావు, గంధం వెంగళరావు, కాటారపు లక్ష్మీనారాయణ, సంకా వెంకటరామారవు, వివిధ సేవా సంస్థల వారు 70 మంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

